# లాలమ్మ లాలీ

లాలీ లాలమ్మా లాలీ
లాలమ్మ లాలీ - లాలమ్మ లాలీ

లాలమ్మ గుర్రాలు
లంకల్లో మేసే - లంకల్లో మేసే
బుల్లెమ్మ గుర్రాలు
బీడుల్లో మేసే - బీడుల్లో మేసే
అప్పన్న గుర్రాలు
అడవుల్లో మేసే - అడవుల్లో మేసే

ఊరుకో అబ్బాయి
వెర్రి అబ్బాయీ - వెర్రి అబ్బాయీ
ఉగ్గెట్టు మీయమ్మ
ఊరికెళ్ళిందీ - ఊరికెళ్ళిందీ
పాలిచ్చు మీయమ్మ
పట్టామెళ్ళిందీ - పట్టామెళ్ళిందీ
నీళ్లోసె మీయమ్మ
నీలకెళ్ళిందీ - నీలకెళ్ళిందీ

Keywords: lAli pATa, jOla pATa, jAnapada sAhityam, lAlamma lAlI



PDF created with pdfFactory trial version www.pdffactory.com